# ECHO OF HIS CALL

## ప్రతిధ్వనించు పిలుపు

TELUGU

ECHO OF HIS CALL 1969-2019 GOLDEN JUBILEE

REACHING NATIONS

**India's National Spiritual Newspaper**

₹ 10/-

Published monthly in ENGLISH, TAMIL, MALAYALAM, TELUGU, HINDI, KANNADA, MARATHI, BENGALI, GUJARATI, ODIYA, ASSAMESE, PUNJABI, NEPALI, URDU, SINHALA & AFRIKAN

Editor : S. SAM SELVA RAJ | 16 Languages | Associate Editor: Bro. N. Mohan Babu

Vol. XXIX | FEBRUARY 2024 | NO. 03


**పరిశుద్ధ గ్రంథము**
**దయతో ఈ వాక్యభాగమును**
**కంఠస్థము చేయండి**
**దేవుని స్తుతించుడి!**

కీర్తనలు 112 : 1-10

1. యెహోవాను స్తుతించుడి యెహోవాయందు భయభక్తులుగలవాడు ఆయన ఆజ్ఞలను బట్టి అధికముగా ఆనందించువాడు ధన్యుడు.
2. వాని సంతతివారు భూమిమీద బలవంతులగుదురు యథార్థవంతుల వంశపువారు దీవింపబడుదురు
3. కలిమియు సంపదయు వాని యింట నుండును వాని నీతి నిత్యము నిలుచును.
4. యథార్థవంతులకు చీకటిలో వెలుగు పుట్టును వారు కటాక్షమును వాత్సల్యతయు నీతియుగలవారు.
5. దయాళులును అప్పిచ్చువారును భాగ్యవంతులు న్యాయవిమర్శలో వారి వ్యాజ్యెము గెలుచును
6. అట్టివారు ఎప్పుడును కదలింపబడరు నీతిమంతులు నిత్యము జ్ఞాపకములో నుందురు.
7. వాని హృదయము యెహోవాను ఆశ్రయించి స్థిరముగా నుండును వాడు దుర్వార్తకు జడియడు.
8. వాని మనస్సు స్థిరముగా నుండును తన శత్రువుల విషయమైన తన కోరిక నెరవేరువరకు వాడు భయపడడు.
9. వాడు దాతృత్వము కలిగి బీదలికిచ్చును వాని నీతి నిత్యము నిలుచును వాని కొమ్ము ఘనత నొంది హెచ్చింపబడును.
10. భక్తిహీనులు దాని చూచి చింతపడుదురు వారు పండ్లుకొరుకుచు క్షీణించి పోవుదురు భక్తిహీనుల ఆశ భంగమైపోవును.

# మంచి కార్యము కొరకై దేవుని హస్తము మీమీద ఉన్నది!

## GOD'S HAND IS UPON YOU FOR GOOD!

*Hon. Editor-in-Chief, Rev. Angeline Selvakumari*

.... నాకు సహాయము చేయు దేవుని కరుణాహస్తము.... నెహెమ్యా 2 : 18.



దేవుని హస్తము అనే భావన చాలా ఆసక్తికరమైనది. కింగ్ జేమ్స్ వర్షన్ బైబిల్‌నందు, ప్రభువు హస్తము అనే పదములు 39 సార్లు ఉపయోగించబడినది, 36 సార్లు పాతనిబంధనలో మరియు 3 సార్లు క్రొత్త నిబంధనలో. అదనముగా, దేవుని హస్తము అనే పదములు బైబిలులో 16 సార్లు కనుగొనబడినది, పాతనిబంధనలో 7 సార్లు మరియు క్రొత్త నిబంధనలో 9 సార్లు.

దేవుని హస్తము పాతనిబంధన కాలములలో మాత్రమే కాదు నేటి దినములలో కూడ గొప్ప ప్రాముఖ్యతను కలిగియున్నది. మన జీవితములలో దేవుని హస్తము ఎందుకు ప్రాముఖ్యమైనది?

- అపొస్తలుల కార్యములు 7:50వ వచనములో దేవుడు సమస్తమును తన హస్తముతో చేశానని చెబుతున్నాడు.

తరువాయి భాగము 3వ పేజిలో




ప్రతిధ్వనించు పిలుపు

**క్రిష్టియన్ యూట్యూబ్ ఛానెల్!**

పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారితో కలసి ప్రార్థించు అవకాశమును !

5 నిమిషముల వర్తమానము మరియు ప్రార్థన!!


ఇంగ్లీషు, హిందీ, తమిళ్ మరియు తెలుగు

ప్రతి దినము- ఉదయము 2 గంటలకు.

తమిళ్ ఆదివారపు కార్యక్రమము- ఉదయము 8 : 30 నిమిషములకు.

# ECHO OF HIS CALL - (1969-2019 GOLDEN JUBILEE YEAR)

## *from your dearly beloved brother...*



REACHING NATIONS



**ఇరుప్రక్కల చెట్లు విస్తారముగా కనబడుట మీరు చూచుదురు! - (యెహెజ్కేలు 47 : 7)**

యేసుక్రీస్తునందు ప్రియమైన స్నేహితులారా,

మన ప్రభువు మరియు రక్షకుడైన యేసుక్రీస్తు యొక్క అమూల్యమైన నామములో మీకు శుభములు తెలియజేయుచున్నాము!

ప్రతిధ్వనించుపిలుపు యొక్క పలురకములైన పరిచర్యలకొరకు మీ తిరుగులేని ప్రార్థనలు మరియు సహకారమును బట్టి మేము మీకు మా హృదయపూర్వకమైన కృతజ్ఞతలను తెలియజేయుచున్నాము. మీ సమర్పణ దేవుని చేత నిశ్చయముగా బహుమానమును పొందుకొంటుంది.

### మా మిషన్ విధానము

ఆది అపొస్తలుల మరియు పూర్వీకుల బోధనలను ఎటువంటి మార్పు లేకుండ ప్రస్తుత తరమునకు మేము పూర్తి వివరణలతో బోధింపబద్ధులమైయున్నాము. ఇది అవసరమైన గడియయై ఉన్నది.



*St. Paul's Matriculation School Teachers*

ఇటీవలి పండుగ కాలపు యొక్క వెలుగులో, - (క్రిస్టమస్, నూతన సంవత్సర మరియు సండేస్కూలు వార్షికోత్సవ కార్యక్రమములు) మేము సంతోషపురము, బాలాజీనగర్, వేలచ్చెరి మరియు ఇతర స్థలములయందు మరియు వాటి చుట్టు ప్రక్కల స్థలములయందు సువార్త సభలను నిర్వహించాము. దేవుని సన్నిధి ప్రజల హృదయములను తాకిన కారణముచేత ప్రజలనుండి స్పందన నిజముగా ఎంతో చక్కగా ఉండెను. ఈ నూతన సంవత్సరములో జరుగబోవు కార్యక్రమములకొరకు మేము మీ నిరంతర ప్రార్థనలను దీనమనస్సుతో కోరుకొనుచున్నాము.



*Senior Pastor's Field Ministry in villages*

HON. EDITOR-IN-CHIEF
Rev. Angeline S. Kumari, M.A., M.Sc., M.Ed.
MANAGING EDITOR
Pastor Alex Samson Sam, B.Th., M.Div.
GENERAL MANAGER
Bro. N. Prakasam, M.A., M.Sc.(C&P), PGDHRM, MBA.
ADMINISTRATION
Sis. Jesy Veena Sam
Adv. K. Puratchivendan, M.Com., C.A., B.L.
Dr. P.E.R. Premchand, M.Sc., M.A., M.Ed., Ph.D.
Dr. C.G.S. Baburao, B.Tech., M.Tech. (DM), Ph.D.
Dr. Rabinder Boaz, M.S. (CMC)
EDITORIAL BOARD
Dr. Serena Bevin, M.A., M.Phil., B.Ed.
Sis. Sajini Cherian
Sis. L. Mariya Anjalin, M.A., M.Sc., B.Ed.
Rev. Dr. K.R. Rajasekaran

EDITOR, PUBLISHER & PRINTER
Pastor S. SAM SELVA RAJ
Echo of His Call Printers
10, Mohammed Abdullah 2nd Street,
Chepauk, Chennai- 600 005, India.
Phone : (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766
Cell : (+91) 98410 71852, 98412 71858 95661 31858
E.MAIL
sam@echoofhiscall.org
biblecor@yahoo.co.in
WEBSITES
www.echoofhiscall.org
www.stpaulsmatriculation.com
YOUTUBE CHANNEL
Echo of His Call



*Pastor Sam with Team working for Accreditation from ATA*

మా నెహెమ్యా బైబిల్ కళాశాలల కొరకు ఏషియా థియాలాజికల్ అసోసియేషన్ (ఎ టి ఎ) నుండి గుర్తింపు పొందు ప్రక్రియ అభివృద్ధినందు ఉన్నది అని మీకు తెలియజేయుటకు మేము సంతోషించుచున్నాము. ఈ ప్రక్రియ విజయవంతముగా పూర్తి అగుటకొరకు మీ ప్రార్థనలు ఎంతగానో ప్రశంసించబడతాయి. అదనముగా, మా నెహెమ్యా బైబిల్ కళాశాల గ్రంథాలయము కొరకు మేము హిందీ భాషలో వేదాంత పుస్తకములను అక్కఱ కలిగియున్నాము. మీరు ఈ పుస్తకములను సంపాదించుకొనుటలో బాగా తెలిసినవారైతే, ఈ విషయములో మీరు మాకు సహాయమును చేయుమని మేము మిమ్ములను వేడుకొనుచున్నాము.

గత సంవత్సరమును తిరిగి చూచినట్లయితే, మాలోని కొందరు సహకారులు ఆరోగ్య సవాళ్లను ఎదుర్కొన్నారు. ప్రార్థనా శక్తి ద్వార, దేవుడు వారిని కృపతో స్వస్థపరచాడు, మరికొందరు నిరంతరము మీ ప్రార్థన సహకారమును ఇంకను అక్కఱగా కలిగియున్నారు.

మేము ముందుకు వెళ్లుచున్న క్రమములో, మేము చేయు పని విషయములో మీ నిరంతర ప్రార్థనలను మేము ఎంతగానో కోరుకొనుచున్నాము. మేము కూడ మిమ్ములను మా ప్రార్థనలలో ఎత్తి పట్టుకొనుచున్నామనే నిశ్చయతను దయచేసి మీరు కలిగియుండుము.

కృతజ్ఞత మరియు ఆశీర్వాదములతో,

క్రీస్తుయేసునందు మీ సేవకులు

పాస్టర్. అలెక్స్ శ్యాంసన్ శ్యామ్

పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్

(+91) 98412 71858 / 98410 71858,
E.mail : sam@echoofhiscall.org

## Kind Attention: Echo of His Call Readers

Our 5 minute **Echo of His Call** YouTube messages are being broadcasted from 2.00 A.M. in Tamil, Telugu, English and Hindi (everyday). You can receive the Grace of God by watching the messages.

Moreover, save my mobile numbers (+91) 98410 71858, (+91) 98412 71858 (personal) in your mobile phones.

- Pr. S. Sam Selva Raj

1వ పేజి తరువాయి భాగము...

• యబ్బేజు ఈ ప్రాముఖ్యతను గుర్తించినవాడు, అందుకోసమే అతడు ఈ విధముగా తెలియజేశాడు, మీ హస్తము మా మీద ఉంచుము. మన జీవితములలోని ప్రతి విషయములో మరియు ప్రతి పనిలో దేవుని హస్తము మనతో ఉన్నట్లయితే, అది ఎంతగానో ప్రసిద్ధిగాంచిన వ్యత్యాసమును తీసుకొనివస్తుంది. ఎంతమంది మనలో ఈ విధముగా చెప్పగలరు?

- నా కాలగతులు నీ వశములో నున్నవి- కీర్తనలు 31 : 15
- మనము దేవుని చేతి పనియై యున్నాము - కీర్తనలు 138 : 8
- మన ప్రాణము ఆయన చేతిలో ఉన్నది - దానియేలు 5 : 23
- ఆకాశములు దేవుని చేతిపనిని ప్రచురపరచుచున్నవి - కీర్తనలు 19 : 1

• మీరు మరియు నేను కలసి మన చేతులను పట్టుకొని, దేవుని హస్తములో ఉంచినట్లయితే, అది ఎంతో ప్రాముఖ్యమైన వ్యత్యాసమును తీసుకొనివస్తుంది.

దేవుని హస్తము చేయగలిగే కొన్ని విషయాలను గురించి ఆలోచిద్దాము.

## 1. సృజించు హస్తములు!

దేవుని హస్తము సృజించు హస్తము. ఉనికిలో లేనివాటిని ఆయన సృజించగలడు. లేనివాటిని ఉన్నట్టుగానే పిలుచువాడునైన దేవుడు (రోమా 4 : 17). ఆయన హస్తము నూతనమైన వాటిని సృజించగలదు. ఆయన సృష్టికర్త. అంతమాత్రమే కాదు, ఆయన హస్తము మృతులను కూడ జీవములోనికి తీసుకొనివచ్చును. చనిపోయినవాటిని, జీవములేనివాటిని, లేక భవిష్యత్తు లేనివిగా కనిపిస్తున్నవాటిని ఆయన హస్తము తాకినట్లయితే, ఆయన హస్తము వాటికి తిరిగి జీవమును తీసుకొని రాగలవు, వాటిని ఉజ్జీవింపచేయగలవు మరియు వాటిని అభివృద్ధిలోనికి తీసుకొని రాగలవు. అది ఆయన హస్తములో ఉన్నటువంటి శక్తి. నాయిను అనే గ్రామములో విధవరాలి కుమారుడిని ఆయన హస్తము తాకినప్పుడు, ఆ కుమారుడు సజీవుడయ్యాడు. ఆయన ఆమె కుమారుడికి జీవమును తీసుకొని రావడము మాత్రమే కాదు, ఆమె యొక్క మృత పరిస్థితులను కూడ ఆమె యొక్క నిరీక్షణ, సంతోషము మరియు విశ్వాసమును పునరుద్ధరించడము ద్వార ఉజ్జీవింపచేశాడు.

ఆయన హస్తము ఆమెను తాకడము వలన ఆమె జీవితమే నూతన అర్థముతో మరియు నూతన ఉద్దేశముతో నిండిపోయినది. ఆయన నడుచుకుంటు వెళ్లుచు పాడెను ముట్టగా దానిని మోయుచున్నవారు నిలిచిరి. యేసు చిన్నవాడా, లెమ్మని నీతో చెప్పుచున్నానగా, ఆశ్చర్యకరముగా, ఆ చనిపోయినవాడు లేచి కూర్చుండి మాటలాడసాగెను, ఆయన అతనిని అతని తల్లికి అప్పగించెను (లూకా 7 : 14,15).

మనము ఈ సంవత్సర ప్రారంభ దినములలో ఇంక ఉన్నందున, ముందు ఉన్న సవాళ్లను గురించి తెలియనివారముగా ఉండు భావన కలిగియుండుట అనేది సహజము. మీరు దారిలేని పరిస్థితులను ఎదుర్కొనుచు ఉండవచ్చును మరియు బయటకు వచ్చు మార్గము ఏమైనా ఉన్నదా అని మీరు ఆశ్చర్యపోవుచు ఉండవచ్చును లేక తరువాత ఏమి చేయాలి. సంవత్సరము ప్రారంభమై కేవలము ఒక నెలమాత్రమే అయినప్పటికి, ప్రస్తుత పరిస్థితులు మిగిలిన సంవత్సరమంతటిని గురించి నేను ఏ విధముగా వ్యవహరించాలి? అని ఆలోచింప చేయవచ్చును.

ప్రియమైన స్నేహితులారా, మీ జీవితములోని మృత సంగతులయందు జీవమును ఊదుటకు మీరు దేవుడిని అనుమతించుట అనేది చాలా ప్రాముఖ్యమైనది. అవి మృతమైనవి, ఫలించనివి అని గుర్తించి వాటిని పునరుజ్జీవింపచేయుటకు దేవుడిని మీ జీవితములోనికి అనుమతించుము. ఈ ప్రక్రియ స్వీయ ప్రతిబింబము మరియు గ్రహింపునందు పాలుపొందుకొంటుంది.

## 2. తృప్తిపరుచు హస్తము!

### కీర్తన 145 : 16

నీవు నీ గుప్పిలిని విప్పి ప్రతి జీవి కోరికను తృప్తి పరచుచున్నావు - (కీర్తన 145 : 16).

దేవుని హస్తము తృప్తికి మూలము. తన ప్రజల కోరికలను నెరవేర్చుటలో ఆయన సంతోషించును. కీర్తన 145 : 19 తెలియజేయునదేమనగా, తనయందు భయభక్తులుగలవారి కోరిక ఆయన నెరవేర్చును. అదనముగా, కీర్తన 37:4నందు ఆయన నీ హృదయవాంఛలను తీర్చును అని వ్రాయబడియున్నది. అనేకసార్లు, మనము ఈ వచనమును చదువునప్పుడు, మన హృదయములలో పుట్టుకొనివచ్చు ప్రతి కోరికను ఆయన నెరవేర్చాలని మనము ఆశిస్తాము.

ఏదిఏమైనా, మనము కోరుకొన్నవి మనకు దొరకనప్పుడు నిరుత్సాహపడతాము మరియు దేవుడు తన మాటను నిలబెట్టుకోలేదని ఫిర్యాదు చేస్తాము.

ప్రియమైన స్నేహితులారా, మనము ఈ వచనమును చదువునప్పుడు, దేవుడే మనలను తృప్తిపరచువాడని మనము గ్రహించాలి, అయితే ఇది ఆయన యందు భయభక్తులుగలవారికి మాత్రమే. ఏలయనగా దేవునియందు భయభక్తులుగలవారి కోరికలు మరియు ఆశయాలు ఆయన చిత్తముతో కలిసిపోతాయి. దేవుడు ఇశ్రాయేలీయులను ఐగుప్తు దేశమునుండి నడిపించినప్పుడు, వారు మాంసమును కోరుకొన్నారు. వారి ఆహార ప్రాధాన్యతలలో వారు నాతో పోలికలు కలిగినవారని నేను విశ్వసించుదును. నేను మాంసాహార వంటకాలను ఇష్టపడుదును, మరియు అవి లేకుండ ఆహారము తినుట అనేది ఒక పెద్ద సవాలు వంటిది. పరలోక ఆహారముతో ఇశ్రాయేలీయులు ఇష్టపడక-పోయినప్పటికి, దేవుడు వారి కోరికలను తీర్చాడు, అదే విధముగా దేవుడు ప్రతి విషయములో సాధ్యమైనంత-వరకు మనలను సంతృప్తి పరచుటకు ఇష్టపడును, అయితే ఈ సంతృప్తి ఆయనకు ఎవరైతే భయపడి మరియు ఆయనయందు ఆనందిస్తారో మరియు వారి మార్గములను ప్రభువునకు అప్పగిస్తారో వారికి మాత్రమే భద్రముచేయబడియున్నది. ఏలయనగా వారి ఆలోచన-లలో ఐక్యత ఉంటుంది. ప్రభువు పట్ల భయము కలిగిన వ్యక్తి ఎల్లప్పుడు దేవుని మనస్సు మరియు హృదయమును ఎల్లవేళల గ్రహించును.

మీ స్థితితో మీరు సంతోషముగా ఉన్నట్లయితే, మీరు సంతోషపరచే దేవుని హస్తమును గురించి మరియు ఆయన శక్తిని గురించి సాక్ష్యమును చెప్పుదురు.

## 3. ఎత్తిపట్టుకొను చేతులు!

### భయపడవద్దు

ఒకని నడత యెహోవా చేతనే స్థిరపరచ-బడును వాని ప్రవర్తన చూచి ఆయన ఆనందించును. యెహోవా అతని చెయ్యి పట్టుకొనియున్నాడు గనుక అతడు నేలను పడినను లేవలేక యుండడు.... (కీర్తనలు 37 : 23-24).

నీతిమంతులు పడిపోయినప్పుడు దేవుని హస్తము పట్టుకొనును.

కాబట్టి భయపడకుము నేను నీ దేవు-డనైయున్నాను దిగులుపడకుము నేను నిన్ను బలపరతును నీకు సహాయము చేయువాడను నేనే నీతియను నా దక్షిణహస్తముతో నిన్ను ఆదుకొందును.....నీ దేవుడనైన యెహోవానగు నేను భయపడకుము నేను నీకు సహాయము చేసెదనని చెప్పుచు నీ కుడిచేతిని పట్టుకొనుచున్నాను. యెషయా 41:10,13.

నేను యౌవనస్థుడనుగా ఉన్నప్పుడు మా నాన్న గారితో కలసి దక్షిణభారతదేశములో ఉన్న నాగర్‌కోయిల్‌కు పరిచర్య ప్రయాణము చేయు సమయమును జ్ఞాపకమునకు తెచ్చుకొన్నాను. మేము తిరిగి గృహమునకు వచ్చు సమయములో, 600 కిలోమీటర్లు ప్రయాణము చేయాలి అప్పుడు సముద్రము లేక నదిమీద (నాకు ఖచ్చితముగా తెలియదు) వంతెనను దాటవలసి యుండెను. ఆ సమయములో ఉరుములు మరియు మెరుపులతో వర్షము ఎక్కువగా పడుచుండెను. బస్సు వంతెనను దాటగా, అది కదులుచున్నట్లుగా మరియు నీరు పైకి లేస్తు ఉన్నట్లుగా నేను భావించాను మరియు నేను ఎంతగానో భయపడ్డాను. తరువాత నేను ఒక వెచ్చని చెయ్యి నన్ను పట్టుకొన్నట్లుగా భావించాను అది మా నాన్న గారి చేయి. అది నాకు చాలును. భయపడవద్దు, నేను నీతో ఉన్నాను. ఏది నిన్ను తాకదు అని నా తండ్రి నాతో చెప్పినట్లుగా ఆయన హస్తము నేను ఆ విధముగా భావించునట్లు చేసినది. నా తండ్రి ఆ మాటలు చెప్పవలసిన అవసరములేదు, అయితే నేను క్షేమముగా ఉన్నానని భావించుటకు ఆయన నన్ను పట్టుకోవడమే చాలును, ఇక ఎంతమాత్రము నేను భయపడలేదు.

ప్రియమైన స్నేహితులారా, ప్రభువు తన చేతితో అతనిని పట్టుకొనును అనే వచనమును నేను చదువుచున్నప్పుడు, ప్రభువు మిమ్ములను మరియు నన్ను తన శక్తి, బలమైన చేతులతో పట్టుకొనును అని నేను జ్ఞాపకము చేసుకున్నాను, మనము చింతించవలసిన అవసరము లేదు. మన చేతులను ఎవరు పట్టుకొన్నారో తెలుసుకొని నిశ్చయమైన విశ్రాంతిని మనము కలిగియుందము. సమస్త జ్ఞానమునకు మించిన దేవుని సమాధానము ఉన్నది. ఈ సమాధానమునే పౌలు మరియు సీలలు అనుభవించారు, ఇదే వారు కొట్టబడినప్పటికి, గాయపరచబడినప్పటికి, కాళ్లకు బొండవేసి బిగించబడి-నప్పటికి, అనివార్యము కోసము వేచి ఉండినప్పటికి పాడునట్లు చేసినది. అగ్ని గుండములో నడిచినప్పుడు హెబ్రీ సహోదరులు ఈ విధమైన సమాధానమునే కలిగియున్నారు. బలవంతుడైన దేవుని చేతులను మనము పట్టుకున్నంతవరకు, మనము ఎక్కడైనా నడువవచ్చును. కీర్తనాకారుడు సెలవిచ్చునదేమనగా, గాఢాంధకారపు లోయలో నేను సంచరించినను ఏ అపాయమునకు భయపడను- కీర్తనలు 23:4 ఈ సంవత్సరములో మిగిలిన కాలములో మీరు ముందుకు వెళుచుండగా, దేవుడు మీకు ఏ పరిస్థితినైనా ఎదుర్కొను బలమును ఇస్తాడు మరియు ఆయన మీ హస్తములను పట్టుకుంటాడు అని ఎరుగాలని ప్రార్థించుచున్నాను.

తరువాయి భాగము 6వ పేజిలో

नहेम्याह बाइबल कॉलेज
रेसिडेन्शल कॉलेज, चेन्नई।
माध्यम: हिन्दी
ECHO OF HIS CALL 1969-2019 REACHING NATIONS
सदस्यता के लिए पंजीकृत उम्मीदवार - ATA
ATA Regd. candidate for Membership NEHEMIAH BIBLE COLLEGE CHENNAI ECHO OF HIS CALL Estd. 1969
सुविख्यात अंतर्राष्ट्रीय मसीही अगुवे तथा पिछले 54 वर्षों से सेवारत वरिष्ठ पासवान
Certificate in Ministry
Diploma in Theology
योग्यता 10 वी या अधिक
जल्दी करें!
Contact : The Chairman, Nehemiah Bible College.
10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA.
Phone : (+91-44) 2852 8282, Cell : (+91) 98410 71852 / 95661 31858
E.mail : sam@echoofhiscall.org / Website : www.echoofhiscall.org
★ ऑनलाइन कक्षाएं उपलब्ध हैं ★

ECHO OF HIS CALL MINISTRIES
SINCE 1969

# యేసుక్రీస్తు యొక్క గొప్ప ఆజ్ఞను నైకొనుటలో పాలిభాగస్తులు

భరించుటకు (గలతీ 6:2), పాలుపొందుట (రోమా 12:13) మరియు ప్రజ్వలింప చేయుట (2తిమోతి 1:6)

ప్రార్థనా మనవులు

ఫిబ్రవరి 19 2024 నుండి మార్చి 18 2024 వరకు

(ఈ భాగమును బయటకు తీసుకొని, దానిని మడిచి మీ పరిశుద్ధ గ్రంథములో పెట్టుకొని ఎడతెగక ప్రార్థించండి)



## స్తుతించుట కొరకు విషయాలు

ఫిబ్రవరి 19. మా ప్రార్థన భాగస్వాములు, సబ్‌స్క్రైబింగ్ భాగస్వాములు, విశ్వాస భాగస్వాములు, జీవిత భాగస్వాములు మరియు గ్రేట్ కమీషన్ భాగస్వాములు మరియు వారి కుటుంబముల పట్ల దేవుని కృపను బట్టి

ఫిబ్రవరి 20. పలురకముల భాషలు మాట్లాడే వారిని చేరుటకు మా ప్రతిధ్వనించు పిలుపు యూట్యూబ్ ఛానెల్‌ను ఆశీర్వదించినందుకు

ఫిబ్రవరి 21. మా ప్రతిధ్వనించు పిలుపు ఉపసంపాదకులు మరియు వారి కుటుంబములను ఆశీర్వదించినందుకు

ఫిబ్రవరి 22. మా పనివారిమీద దేవుని విస్తారమైన దీవెనలు కుమ్మరించ-బడినందున.

ఫిబ్రవరి 23. మా ముద్రణాయంత్రములో 16 భాషలయందు మా మాసపత్రికను ముద్రించి మరియు ప్రచురించి మిషన్ ఫీల్డులకు పంపించుటకు మమ్ములను బలపరచినందుకు.

ఫిబ్రవరి 24. మా బైబిల్ కరస్పాండెన్స్ కోర్సు మరియు వేదాంత కరస్పాండెన్స్ కోర్సుల అభివృద్ధిని బట్టి

ఫిబ్రవరి 25. ప్రధాన సంఘము మరియు శాఖ సంఘములలో మా ఆదివార కార్యక్రమములలో దేవుని మాటలో ఉన్న శక్తిని బట్టి

ఫిబ్రవరి 26. మా భాగస్వాముల యొక్క నీతి మరియు ఆర్థిక ఆశీర్వాదములతో మమ్ములను ఆశీర్వదించినందుకు

ఫిబ్రవరి 27. మా సీనియర్ పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ మరియు కుటుంబమును సమస్త కీడులనుండి కాపాడుచున్నందుకు

ఫిబ్రవరి 28. మా సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల, నెహెమ్యా బైబిల్ కళాశాల మరియు బైబిల్ కరస్పాండెన్స్ కోర్సులను ఆయన ఆశీర్వదించినందుకు.

ఫిబ్రవరి 29. గత నెలలో మా అక్కఱలను తీర్చినందుకు.

మార్చి 01. మా ప్రతిధ్వనించు పిలుపు పరిచర్యల స్టాఫ్ మరియు వారి కుటుంబముల కాపుదలను బట్టి

మార్చి 02. మా సంఘు అన్ని కార్యక్రమములలో పాలుపంపులు పొందుటకు ఉత్సాహముతో యౌవనస్థులు ఉన్నందుకు

మార్చి 03. మా సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల యొక్క ప్రిన్సిపాల్, టీచర్స్, మరియు ఇతర స్టాఫ్ సభ్యులను బట్టి

## ప్రార్థించుటకొరకు విషయాలు

మార్చి 04. అన్ని దేశాల ఐక్యత మరియు సమాధానము కొరకు

మార్చి 05. మా భాగస్వాములు మరియు రాష్ట్ర కో- ఆర్డినేటర్లు

మార్చి 06. భారతదేశములోని సువార్త అందని ప్రదేశాలకు సువార్తను తీసుకొని వెళ్లుటకు మమ్ములను బలపరచునట్లు

మార్చి 07. మా పరిచర్య యొక్క అన్ని కార్యక్రమములకొరకు

మార్చి 08. మన ప్రభువు ఈ నెలలో అన్ని అక్కఱలను తీర్చునట్లు

మార్చి 09. మా ఇంగ్లీషు ఉపసంపాదకురాలైన సహోదరి. సజిని చెరియన్ యొక్క మంచి ఆరోగ్యము కొరకు ప్రార్థించుము.

మార్చి 10. కోవిడ్ యొక్క నూతన మార్పులనుండి అన్ని దేశాలమీద దైవిక కాపుదల ఉండునట్లు

మార్చి 11. దేశాలలోని పిల్లలు మరియు యౌవనులు యేసుక్రీస్తును వారియొక్క స్వంత రక్షకునిగా అంగీకరించునట్లు

మార్చి 12. తన జీవితచరిత్రను వ్రాయుటలో మా సీనియర్ పాస్టర్‌గారు విజయమును సాధించు విషయమై

మార్చి 13. వృద్ధాశ్రమములలో ఉన్న వృద్ధుల కొరకు

మార్చి 14. ప్రపంచములోని పిల్లలు మరియు యౌవనులు ఆన్‌లైన్ ఆటలకు బానిసలు కాకుండ ఉండు విషయములో వారి కాపుదల కొరకు

మార్చి 15. మా ఉపసంపాదకులు మరియు కుటుంబ సభ్యులకొరకు

మార్చి 16. అన్ని దేశములమీద ఆయన ఆశీర్వాదములు మరియు వారి ఆర్థిక అభివృద్ధి కొరకు

మార్చి 17. మా సీనియర్ పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ మరియు ఆయన కుటుంబ సభ్యులను సమస్త కీడులనుండి కాపాడు విషయమై

మార్చి 18. ప్రపంచములోని మిషనరీలందరిమీద దైవిక కాపుదల ఉండునట్లు.

4వ పేజి తరువాయి భాగము...

ఈ ప్రయాణములో మీరు ఒంటరికాదు. మన గత దినములను, మన ప్రస్తుత దినమును, మరియు మన రేపటి దినములను తెలిసిన వారిని మీరు కలిగి-యున్నారు. ఆయన మన గత దినములలో మనతో ఉండిన కారణమును బట్టి, ఏమి సంభవిస్తుందో అనే విషయములో మనము చింతించవలసిన అవసరము లేదు. ఆయన నన్ను తీసుకొన్నట్లయితే, ఆయన నన్ను బయటకు తీసుకొని వచ్చును!

## 4. బలమైన చేతులు!

ఆయన హస్తము బలమైనది- అది నీ ప్రక్కన ఉండి నీకు విజయమును ఇచ్చును లేక అది నీకు వ్యతిరేకముగా పోరాడును.

యెషయా 19 : 16 సెలవిచ్చునదేమనగా, ఆ దినమున ఐగుప్తీయులు స్త్రీలవంటివారగుదురు. సైన్య-ములకధిపతియగు యెహోవా వారిపైన తన చెయ్యి ఆడించును ఆడుచుండు ఆయన చెయ్యి చూచి వారు వణకి భయపడుదురు.

ఆయన హస్తమునకు వ్యతిరేకముగా ఎవరు నిలువలేరు! ఇది నీకు వ్యతిరేకముగా కాదు అని నిశ్చయముగా తెలుసుకొనుము! దేవుని హస్తము మన వైపు ఉన్నంతవరకు, మనము క్షేమముగా ఉంటాము అయితే అది మనకు వ్యతిరేకముగా ఉన్నట్లయితే, మనము ఏమియు లేనివారము అగుదుము.

### దేవుని హస్తము మనకు వ్యతిరేకముగా ఎప్పుడు వస్తుంది?

అపొస్తలుల కార్యములు 13:8-11 ఎలుమ అనే గారడీవాని గురించి తెలియజేస్తుంది ఇతను పౌలుకు మరియు అతనితో పాటు ఉన్నటువంటి వారిని ఎదిరించి అధిపతిని విశ్వాసమునుండి తొలగింపవలెనని ప్రయత్న-ము చేసెను. పౌలు సెలవిచ్చినదేమనగా-ఇదిగో ప్రభువు తన చెయ్యి నీమీద ఎత్తియున్నాడు, నీవు కొంతకాలము గ్రుడ్డివాడవై సూర్యుని చూడకుందువని చెప్పెను. వెంటనే మబ్బును చీకటియు అతని కమ్మెను.

తన బలమైన హస్తముచేత, దేవుడు సువార్త-యొక్క శత్రువులకు తీర్పుతీర్చును.

మనము దేవుని పనిని ఎదిరించినప్పుడు, ప్రభువు యొక్క పనిని నిలిపివేయుటకు ఎప్పుడైతే మనము మాట్లాడుతామో, దేవుని హస్తము మనకు వ్యతిరేకముగా వచ్చును. దేవుని ప్రజలకు వ్యతిరేకముగా మాట్లాడవద్దు. వర్తమానములను పంపించడమును నిలిపివేయుము. పుకార్లను ఆపివేయుము! దేవుని పనికి వ్యతిరేకముగా మాట్లాడవద్దు లేక దైవ జనులకు వ్యతిరేకముగా మాట్లాడవద్దు. దేవుడు దానిని చూచుకొనునట్లు అనుమతిద్దాము.

మనలో కొందరు చీకటిలో నివసించు-చున్నారు ఏలయనగా మనము ఆయన పనికి ఆటంకముగా ఉన్న కారణముచేత దేవుడు మన కన్నులకు గ్రుడ్డితనమును కలుగజేసియున్నాడు. నేడు మనలను మనమే ప్రశ్నించుకొందుముగాక, మీరు నిలిపివేసిన, ఆటంకపరచిన మార్గము ఏదైనా ఉన్నదా- అది మన పనులే అయి ఉండవచ్చును, మాటలే అయి ఉండవచ్చును, ఏదో ఒకటి మనము చేసిన లేక ఏదో ఒకటి మనము చేయకపోయిన- అది దేవుని పని నిలిపివేసినదా? ఈ విషయాలలో మనము జాగ్రత్తగా ఉండాలి ఏలయనగా దేవుని హస్తము మనకు వ్యతిరేక-ముగా వచ్చును.

దేవుని హస్తము మనకు అనుకూలముగా ఉన్నట్లయితే, అప్పుడు అది మనకు విజయమును అనుగ్రహిస్తుంది. యెహోవా ఆశ్చర్యకార్యములు చేసియున్నాడు ఆయనను గూర్చి క్రొత్త కీర్తన పాడుడి ఆయన దక్షిణహస్తము ఆయన పరిశుద్ధ బాహువు ఆయనకు విజయము కలుగజేసియున్నది కీర్తనలు 98:1

ప్రియమైన దేవుని సేవకులారా, కొన్నిసార్లు, మార్గము ఒంటరిగా, దీర్ఘకాలముగా మరియు కఠినముగా ఉండును. మీరు చేసే కష్టమైన పని గుర్తించబడలేదని మీరు భావించుదురా? మీ వెనుక ఉన్న మచ్చలను ప్రజలకు చూడకపోతు ఉండవచ్చును, అయితే యేసు అదే మార్గము గుండ వెళ్లాడు. ఆయన తృణీకరించ-బడ్డాడు, విమర్శించబడ్డాడు, అవహసించబడ్డాడు, అధైర్యపరచబడ్డాడు మరియు ఒంటరిగా మిగిలి-పోయాడు. మిమ్ములను పిలిచిన వాడు నమ్మదగినవాడు! ఆయన మిమ్ములను ఎరుగును, ఆయన మీకొరకు పోరాడును. ఊరకుండుము! మన యుద్ధములన్నిటి విషయమై పోరాడు దేవుడు మనకు ఉన్నాడు. ఆయన ఓటమి గురించి ఎరుగనివాడు! కాబట్టి, మనము విజయ-మును చూస్తాము ఏలయనగా మన దేవుడు బలమైన యోధుడు తన బలమైన హస్తముతో పోరాడును.

## 5. రూపించు హస్తము!

తుదకు, దేవుని హస్తము రూపించు హస్తము. ఆయన కుమ్మరి, మరియు మనము జిగటమన్నై-యున్నాము. ఆయనే మనలను కొన్నిసార్లు కత్తిరించటము ద్వార రూపించును,

తరువాయి భాగము 9వ పేజిలో

నెహెమ్యా బైబిల్ రెసిడెన్షియల్ కళాశాల, చెన్నై.

Chepauk & Santhoshapuram, Chennai.

ECHO OF HIS CALL 1969-2019 REACHING NATIONS

మీడియమ్: తమిళ్

ATA Regd. Candidate for Membership NEHEMIAH BIBLE COLLEGE CHENNAI ECHO OF HIS CALL Estd: 1969

సభ్యత్వముకొరకు రిజిస్టర్ చేసుకొన్న క్యాండిడేట్ ఏసియా థియాలజికల్ అసోసియేషన్ (ATA)
గడచిన 54 సంవత్సరములనుండి సీనియర్ పాస్టర్లు మరియు
అంతర్జాతీయ క్రైస్తవ నాయకులచేత గుర్తించబడినది

Certificate in Ministry
Diploma in Theology

అర్హత: 10వ తరగతి మరియు దానిపైన
అడ్మిషన్‌కొరకు త్వరపడండి!

Contact : The Chairman, Nehemiah Bible College.
10, MOHAMMED ABDULLAH 2ND STREET, BELLS ROAD, CHEPAUK, CHENNAI - 600 005, INDIA.
Phone : (+91-44) 2852 8282, Cell : (+91) 98410 71852 / 95661 31858
E.mail : sam@echoofhiscall.org / Website : www.echoofhiscall.org

## ప్రధాన కార్యాలయములోని మా పరిచర్యల కొరకు దయచేసి ప్రార్థించుము

1. ప్రార్థన కార్యక్రమము - 24 గంటలు
2. బైబిల్ కోర్- బైబిల్ కరస్పాండెన్స్ కోర్సులు - ఇంగ్లీషు, తమిళ్ మరియు హింది
3. ప్రతిధ్వనించు పిలుపు - మాస పత్రికలు
   ఇంగ్లీషు, తమిళ్, మళయాళమ్, తెలుగు, హింది, కన్నడ, మరాఠి, గుజరాతి, బెంగాలి, ఒడియా, నేపాలి, అస్సామెసె, పంజాబి, ఉర్దు, సిన్హల మరియు ఆఫ్రికన్
4. నెహెమ్యా బైబిల్ కళాశాలలు ( మూడు కేంద్రాలు) ( సాయంకాల మరియు రెసిడెన్షియల్)
5. వేదాంత కరస్పాండెన్స్ కోర్సులు - ఇంగ్లీషు మరియు తమిళము
6. సువార్త భాగస్వాములు (పాస్టర్ల నెట్‌వర్క్)
7. శిక్షణ కార్యక్రమములు
8. క్రూసేడులు
9. సాహిత్యమును పంచుట మరియు దానిని కొనసాగించుట
10. సువార్త ముద్రణా యంత్రము - ప్రచురణలు
11. సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల - గ్రామ ఆంగ్ల ఉన్నత పాఠశాల
12. సండేస్కూల్స్ : ఆదివారము ఉదయము 8:30 మరియు సాయంకాలము 4 గంటలకు
13. తమిళ కార్యక్రమములు : ఆదివారము ఉదయము 8 మరియు 10 గంటలకు
14. హిందీ కార్యక్రమములు : ఆదివారము సాయంకాలము 4 గంటలకు
15. తెలుగు కార్యక్రమము : ఆదివారము సాయంకాలము 5 గంటలకు
16. ఇంగ్లీషు మరియు తమిళ కార్యక్రమము : ఆదివారము సాయంకాలము 6 గంటలకు
17. స్త్రీల ప్రార్థన : బుధవారము సాయంకాలము 5:30 గంటలకు
18. పురుషుల ప్రార్థన : శుక్రవారము సాయంకాలము 7 గంటలకు
19. శిష్యత్వపు సమావేశము : శనివారము సాయంకాలము 6 గంటలకు
20. గృహ కూడికలు : మంగళ మరియు గురువారము సాయంకాలము 6:30 గం.
21. ప్రత్యేక ప్రభువు బల్ల : ప్రతి నెలలో మొదటి ఆదివారము ఉదయము 6 గం.
22. పరిచారకుల పున:సమీక్ష సమావేశము : మొదటి శనివారము సాయంకాలము 5:30 గంటలకు
23. తలిదండ్రుల ప్రార్థన : మొదటి ఆదివారము సాయంకాలము 4 గంటలకు
24. రాత్రి పార్థన : రెండవ శుక్రవారము రాత్రి 9:30 గంటలకు
25. ఉపవాస ప్రార్థన : మూడవ శనివారము ఉదయము 9:30 గంటలకు
26. ప్రభువు బల్ల : రెండవ ఆదివారపు కార్యక్రమములు
27. యౌవనుల మరియు పిల్లల ప్రార్థన : ప్రతిరోజు రాత్రి 10 గంటలకు
28. ఉద్యోగస్థుల ధ్యానము : ప్రతిరోజు ఉదయము 9 గంటలకు
29. కార్యాలయము : ఉదయము 9 నుండి రాత్రి 9 వరకు (ఆదివారములు తప్ప)

## ప్రతిధ్వనించు పిలుపు యొక్క పోస్టల్ కోర్సులు

**భారతదేశములో ఉన్న అభ్యర్థులకు మాత్రమే**

### 1. బైబిల్‌కోర్

నూతనక్రైస్తవులకు మరియు క్రైస్తవేతరులకు పరిశుద్ధగ్రంథ సత్యములు అనే ప్రాథమిక సత్యములు అను దానిమీద మేము పోస్టల్ కోర్సును సమర్పించుచున్నాము. ఇంగ్లీషులో-57 పేజీలు, హిందీ-76 పేజీలు మరియు తమిళములో 96 పేజీలు కలవు. మీ కొరకు నూతన జీవము అనే టైటిల్ కలిగిన కోర్సు పుస్తకమును మీరు పొందుకుందురు. ఈ కోర్సు పూర్తయిన తరువాత, మీకు సర్టిఫికెట్ ఇవ్వబడుతుంది. ఖచ్చితమైన ఫీజు అంటు ఏమి లేదు. మీరు ఆశీర్వదించబడుదురు!

### 2. వేదాంత దూరవిద్య

అడ్వాన్స్‌డ్ దూర విద్య వేదాంత కరస్పాండెన్స్ కోర్సుగా పిలువబడి అందుబాటులో ఉన్నది. ఇది ఇంగ్లీషులో -537 పేజీలు మరియు తమిళములో -652 పేజీలు కలిగియున్నది. ఈ కోర్సు పాస్టర్లకు, సువార్తికులకు, క్రైస్తవ నాయకులకు మరియు సామాన్య ప్రజలకు అనగా దేవుని పరిచర్య చేయుటకు ఎవరైతే ఆశకలిగియున్నారో వారికి అందుబాటులో ఉన్నది! ఈ కోర్సునకుగాను 1,000 రూపాయలు తీసుకొనబడును. 149 అధ్యాయములతో 7 పుస్తకములు సరఫరా చేయబడతాయి. సర్టిఫికెట్ ఇన్ మినిస్ట్రీ అవార్డుగా ఇవ్వబడుతుంది. దేవుడు మిమ్ములను ఆశీర్వదించునుగాక!

మరిన్ని వివరములకు, మాకు వ్రాయండి.

**The Chairman, Nehemiah Bible College,**
Echo of His Call, Post Box 2957
CHEPAUK, CHENNAI - 600 005.
Ph.: (044) 2852 8282, 2852 9293, 2854 7766,
Cell : 98410 71852, 95661 31858
E.mail : biblecor@yahoo.co.in

## ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రికను ఉచితముగా పొందు ఒక మంచి అవకాశము

మీ స్నేహితులు మరియు బంధువుల చిరునామాలను మీరు మాకు పోస్టు, ఉత్తరము, ఈ- మెయిల్, వాట్సాప్ లేక ఫోన్ ద్వార పంపగలిగినట్లయితే, మేము వారికి ఉచితముగా ప్రతినెల ప్రతిధ్వనించు పిలుపు మాస పత్రికను పంపిస్తాము.

## పన్ను మినహాయింపు

పేద మరియు అనాద పిల్లలకు ఉచిత విధ్యనందించుటకు, విధవరాండ్రకు, ఎటువంటి ఆధారంలేని అనేకమందికి ఆహారము, దుస్తులు మరియు నివాసంవంటి కనీస వసతులను అందించుచున్న మా ప్రేమపూర్వక పరిచర్యలో మీరును పాలుపంచుకోవచ్చు. ఈ పనిలో మాకు సహాయపడుటకుగాను మాకు విరాళాలు పంపదలచిన వ్యక్తి లేక సంస్థకు 80జి ఆదాయపు పన్ను చట్టంక్రింద పన్నుమినహాయింపు లభిస్తుంది. మీరు పంపిన విరాళాలకు అధికారిక రశీదు అందజేయబడుతుంది. **"ECHO OF HIS CALL EDUCATIONAL TRUST"** అను పేరుతో డి.డి. లేదా చెక్కును పంపగలరు.

| | | |
|---|---|---|
| Account Name | : | ECHO OF HIS CALL EDUCATIONAL TRUST |
| Account Number | : | 1023 2923 805 |
| Bank Name | : | STATE BANK OF INDIA |
| Branch | : | TRIPLICANE, CHENNAI - 600 005 |
| IFSC Code | : | SBIN 0000249 |
| SWIFT Code | : | SBI NIN BB 455 |



# దీన స్థితి నుండి ఉన్నత స్థితిలోనికి

# PIT TO PALACE

## (పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారి జీవిత అనుభవములు)

## చదువువాడు గ్రహించును గాక (మత్తయి 24:15)

**మీరు నూరంతలు పొందుకొందురు మరియు నిత్యజీవమును స్వతంత్రించుకొందురు!**

చేయుటకు నీ చేతికి వచ్చిన యే పనినైనను నీ శక్తిలోపములేకుండ చేయుము,
గాలిని గురుతు పట్టువాడు విత్తడు, మేఘములను కనిపెట్టువాడు కోయడు - ప్రసంగి 9:10, 11:4.

బైబిల్ కరస్పాండెన్స్ కోర్సులు మరియు బైబిల్ కళాశాల ద్వార జీవితములోని అన్ని పరిస్థితులనుండి ప్రజలకు బైబిల్ యొక్క లోతైన సత్యాలను బోధించుటకు ధీర్ఘకాలముగా నేను కోరికను కలిగియుంటిని. ఈ కోరిక నా హృదయ-ములో ఎంతో లోతుగా వేరుపారియున్నది, మూలుగుచున్నది మరియు అనేక సంవత్సరములనుండి ప్రకాశించుచున్నది. ఏదిఏమైనా, ఆదాయమునకు మూలమును లేక ఎవరో ఒకరు నాతో చేతులు కలిపి నన్ను నడిపించుటకు నేను కష్టపడుచున్నప్పుడు నాకుగా నేను నిస్సహాయస్థితిని కనుగొన్నాను. ఈ కాలములో, నా కుటుంబము మరియు నేను దారిద్రములో నివసించుచుంటిమి, గొప్ప అక్కఱలో, ఎటువంటి సౌకర్యములు లేకుండ ఒక చిన్న ఇంటిలో నివసించుచుంటిమి.

1980వ సంవత్సరములో, ఇండియా బైబిల్ లిటరేచర్‌గా పిలువబడిన ఒక సంస్థనుండి నేను ఒక గాస్పల్ ప్యాకెట్‌ను పొందుకున్నాను. దానిని నేను తెరచినప్పుడు, నేను కొన్ని సువార్త కర పత్రికలను మరియు కరస్పాండెన్స్ కోర్సు పుస్తకమును కనుగొన్నాను. నేను ఈ కరపత్రికలను మరియు కరస్పాండెన్స్ కోర్సును పరిశీలించినప్పుడు, అదే కోర్సు పుస్తకమును ఉపయోగించి భారతదేశములోని వివిధ భాషలు కలిగిన ప్రజలను చేరుటకు ఆసక్తిగలవాడను అయితిని. నా పాత బైస్కిల్‌ను ఉపయోగించి చెన్నై-6 నందు వేయి దీపముల వద్ద ఉన్నటువంటి ఇండియా బైబిల్ సాహిత్యము యొక్క కార్యాలయమునకు వెంటనే చేరుటకు మార్గమును సిద్ధపరచితిని.

అక్కడ, నేను మిస్టర్ వేలును మరియు మిస్టర్ వేలయుథమ్‌గా కూడ పిలువబడిన యౌవనుడిని కలిసాను, ఆయన ఇప్పుడు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్. ఆయన శ్రద్ధగా పరిశీలిస్తు కరస్పాండెన్స్ పుస్తకములను ప్యాక్‌చేస్తు మరియు వాటిని పంపించటమును నేను గమనించాను, ఆయన ప్రక్కన అదేవిధముగా ఏదో ఒకటి చేయుటకు నేను స్పూర్తిని పొందుకున్నాను.

అతనిని మెచ్చుకొనుచు, నేను నెమ్మదిగా దగ్గరికి వెళ్లి కొన్ని కోర్సు పుస్తకములను ఇవ్వగలవా అని మర్యాదపూర్వకముగా అడిగాను. ప్రతి పుస్తకము ధర 50 పైసలు అని నాకు తెలియజేశాడు. నేను ఆర్థికముగా పేదరికపు కుటుంబమునుండి వచ్చానని, ప్రభుత్వ డిపార్ట్‌మెంటులో చాలా నిరాడంబరమైన జీతముతో ఉద్యోగము చేస్తున్నానని అతనితో పంచుకున్నాను. దీనిని విని, అతడు దారాళముగా 10 పుస్తక-ములను ఉచితముగా ఇచ్చాడు. ఏది ఏమైనా, సంతోషపడక, నేను కిటికి ద్వార పంపడానికి సిద్ధముగా ఉంచిన గదిలోని పుస్తకములను చూచాను. కొన్ని పుస్తకములు నన్ను పిలుస్తున్నట్లుగా భావించాను, అవి నావే అన్నట్లుగా, వాటిని తీసుకొనిపోవుటకు మరియు నాకు తెలిసిన ఎవరో ఒకరికి వాటిని గురించిన జ్ఞానమును అందించుటకు అవి నన్ను కోరుకొనుచున్నట్లుగా నేను భావించాను. అవి గొప్ప శక్తిని కలిగియున్నట్లుగా కూడ నేను భావించాను. నేను ఆ స్థలమునుండి రాలేకపోయాను. అకస్మాత్తుగా, మరొక వ్యక్తి నన్ను సమీపించి నీవు ఎవరు? అని నన్ను అడిగాడు మరియు చాలా సేపటినుండి ఎందుకు ఇక్కడ తిరుగుతు మా కార్యాలయములోనికి చూస్తున్నావు? అని అడిగాడు. నేను జీవముగల దేవుడనైన యేసుక్రీస్తును సేవించుటకు బలమైన కోరిక కలిగియున్నాను కాబట్టి నేను కొన్ని కరస్పాండెన్స్ పుస్తకములను కొనుగోలు చేయుటకు కోరికను కలిగియున్నాను అయితే నేను ఆర్థిక ఇబ్బందిని కలిగియున్నాను అని అతనికి వివరించాను. వాటిని తీసుకొని పోవుటకు ధనమును తీసుకొని రమ్మని చెప్పాడు. దీనిని మనస్సులో ఉంచుకొని, నాకు కలిగియున్న ఒకే ఒక ఆధారమైన పాత బైస్కిల్‌ను అమ్మివేయుటకు నేను నిర్ణయించాను.

నేను దగ్గరలో ఉన్న బైస్కిల్ రిపేరి షాపులోనికి వెళ్లి అక్కడ 100 రూపాయలకు దానిని అమ్మివేశాను ఆ ధనముతో 200 కరస్పాండెన్స్ పుస్తకములను కొన్నాను. నా ప్రయాణ సాధనమును నేను అమ్మివేసిన కారణముచేత, నేను ఆ పుస్తకములను నా భుజములమీద మరియు తలమీద మోసికొని వేయి దీపములు అని పిలువబడిన స్థలమునుండి మా ఇంటివద్దకు వచ్చాను, దాని దూరము 5 కిలోమీటర్లు. అంతటి అధిక బరువును మోయు అలవాటు లేనికారణముచేత, నేను త్వరగా అలసిపోయి మరియు విసిగిపోయాను. రెండు స్థలములలో, పుస్తకములు నా తలమీద నుండి మరియు భుజములమీదనుండి రోడ్డుమీద జారిపడ్డాయి, నిస్సహాయస్థితిలో నేను ఉండిపోయాను. నేను ఇబ్బందిపడుచు ఉన్నప్పుడు ప్రజలు నన్ను చూచి హేళన చేయటము విన్నాను. తుదకు, నేను వాటిని ఇంటికి చేర్చి ఆ పుస్తకములను నా బలముతో పంచిపెట్టుటకు ప్రారంభము చేశాను.

సహోదరుడు. యమ్. పాల్‌రాజ్ గారి సహాయముచేత, దేవుడు నీ కొరకు - నూతనజీవము! అను కోర్సును ప్రారంభము చేయుటకు బలపరచాడు. తత్ఫలితముగా, మేము ప్రతిధ్వనించు పిలుపు యొక్క సాయంకాల బైబిల్ కళాశాలలను స్థాపించాము.

అవును, నా ప్రియమైన స్నేహితుడా, దేవుని రాజ్యము కొరకు నా పాత బైస్కిల్‌ను విడిచి పెట్టవలసిన సమయము వచ్చియుండెను. అది అవమానమునకు ఆధారముగా ఉండెను మరియు నా కుటుంబము మరియు స్నేహితులు నేను తెలివితక్కువ పనిని మరియు జ్ఞానములేని పనిని చేశానని భావించారు. ఏది ఏమైనా, ఈ రోజు దేవుడు నన్ను కార్లతో ఆశీర్వదించాడు మరియు నాకు సహాయము చేయుటకు సామర్థ్యము కలిగిన మనుష్యులను అనుగ్రహించాడు.

ఒకసారి, నేను సువార్త పుస్తకములను నా భుజములమీద మరియు తలమీద వ్యక్తిగతముగా మోసికొనిపోవలసియుండెను. అది నిజముగా బాధతో కూడుకొనిన మరియు అవమానకరమైన అనుభవము నా యౌవనములో. అయితే ప్రస్తుతము, దేవుడు అనేక వాహనములు మరియు చిన్న బస్సులను అనుగ్రహించాడు వాటితో సువార్త సాహిత్యమును మరియు ఉద్యోగస్థులను ఒక చోటి నుండి మరొక చోటికి తీసుకొని వెళ్లగలను.

ప్రియమైన స్నేహితుడా, దేవుడు మీ కొరకు మరియు మీ భవిషత్తు కొరకు ఒక ప్రత్యేకమైన ప్రణాళికను కలిగియున్నాడు. మీరు ఇంకను సమయమును కలిగియున్నారు. మీరు ప్రభువునకు ఏమైనా సమర్పించినట్లయితే, మీరు బహుగా ప్రతిఫలమును పొందుకొందురు. మీరు యేసుక్రీస్తును మాదిరిగా తీసుకొనగలరు మరియు పరిచర్యలో మీ జీవితములో ప్రాధాన్యమైన దానిని ఖర్చుపెట్టుటకు ఎన్నుకొనుము, దేవుని రాజ్యము కొరకు మీరు మనస్సును కేంద్రీకరించవలసియున్నారు. అప్పుడు మీ జీవితములో దేవుని ఆశీర్వాదములకు ముగింపు అనేది ఉండదు.

జ్ఞాపకముంచుకొనుము,

**ఒకే ఒక జీవితము, అది త్వరగా గతించిపోవును,**
**క్రీస్తుకొరకు ఏమి చేశామో అది మాత్రమే మిగులుతుంది!**

*******

6వ పేజి తరువాయి భాగము...

కొన్నిసార్లు అంచులను శుద్ధిచేయడము ద్వార, మరియు కొన్నిసార్లు మనకు అయిష్టముగా ఉన్న వాటిని కూడ ఆయన చేయాలి అప్పుడే మనము మన యజమాని కొరకు సాధనముగ ఉపయోగపడగలము.

దేవుడు మనలను రూపించుచున్నప్పుడు, అది ఆదరణకరమైన అనుభవము కాదు. అది మనలను గాయపరుస్తుంది మరియు దుర్భలమైనదిగా భావించునట్లు చేస్తుంది. అయితే ఈ సమయములోనే మనము దేవుని విస్తారమైన జ్ఞానమునకు లోబడ-వలసియున్నది మరియు ఆయనయందు విశ్వాసముంచవలసియున్నది. దేవుడు ఉత్తమమైన దానిని ఎరుగును అనే ఈ విషయమును మనము జ్ఞాపకము ఉంచుకోవాలి.

దేవుడు మనలను రూపించుటకుగాను మన జీవితములలోనికి ఆయా పరిస్థితులను అనుమతించును. మనలను రూపించుటకు ఆయన మనుష్యులను కూడ అనుమతించును. మనకు ఓర్పును బోధించుటకు కొంతమంది ప్రజలు మన జీవితములోనికి ప్రవేశించుదురు, వీరు మనకు బాధను తెప్పించి మరియు వారి మాటలచేత మనకు నొప్పి కలిగించి ఓపికను మనము కలిగియుండునట్లుగా దేవుడు వారిని అనుమతిస్తాడు. మన గుణములను అభివృద్ధి చేసుకొనుటకు దేవుడు కొంతమంది ప్రజలను మన జీవితములోనికి అనుమతించును. మనలోని పనికిరాని తీగెలను తీసివేయుటకు కొంతకాలము ప్రజలు మన జీవితములలోనికి ప్రవేశించుదురు, దేవుడు ఏర్పరచిన గురి ముగిసిన వెంటనే వారు మనలను విడిచిపెట్టి పోవుదురు. అనేకసార్లు, ప్రజలు మనలను విడిచిపెట్టి వెళుచున్నప్పుడు మనము విలపిస్తాము, జీవితాంతము గుర్తుండిపోయే విధముగా మనలను విడిచిపెట్టి పోవుచుంటారు. నేను ఈ కష్టతరమైన మార్గమును నేర్చుకున్నాను. ప్రజలు మన జీవితములోనికి కొంత కాలము ప్రవేశించుదురు. కొంతమంది కేవలము మొదటి పుటలోనికి మాత్రమే, మరికొంతమంది మొదటి అధ్యాయములోనికి మాత్రమే, మరియు చాలా కొంతమంది మాత్రమే మన జీవిత తుది శ్వాసవరకు మాత్రమే మనతో ఉంటారు. కాబట్టి దేవుడు మీ జీవితములలోనుండి కొంతమంది ప్రజలు వెళ్లిపోవునట్లు చేస్తే, బలముగా ఉండుము. దేవుడు ఎరుగును, ఎందుకు అనేదానికి ఒక కారణము ఉన్నది!

కొన్ని సమయాలలో, దేవుని హస్తము మనలను నలుగగొట్టుచున్నట్లు మనము భావించవచ్చును. అది మనలను నాశనము చేయుటకు కాదు గాని మనలను రూపించుటకే.

దేవుడు తగిన సమయమందు మిమ్మును హెచ్చించునట్లు ఆయన బలిష్ఠమైన చేతిక్రింద దీనమనస్కులై యుండుడి. 1 పేతురు 5:6
ప్రభువు యొక్క హస్తము మన జీవితములలో ఎంతటి బలమైనదో మనము చూద్దాము.

మన జీవితములను మనము ఆయనకు సమర్పించినట్లయితే, కోరికలు, కలలను దేవుని హస్తము క్రింద ఉంచినట్లయితే, పైన ఉన్న ఆశీర్వాదములన్నియు మనకు అనుగ్రహించబడతాయి.

*******


# URGENT

We require approximately 1000 Hindi Christian books for **our Nehemiah Bible Colleges**. Kindly inform us about the possibility of obtaining theological Hindi books.

**Please stop sending books in English and Tamil languages.** Thank you.

- Pr. S. Sam Selva Raj, Editor
+91-98412 71858

# URGENT NEED

## PRINCIPAL & Teachers for

**ST. PAUL'S MATRICULATION SCHOOL,**
**An *Echo of His Call* Institution**
**Vijayanagaram, Medavakkam, Chennai - 100.**

We need well qualified, experienced, dedicated, hard working and mission oriented Christians.

Apply with Bio-data to
E.mail: sam@echoofhiscall.org
WhatsApp: (+91) 98412 71858

# WANTED for

**NEHEMIAH BIBLE COLLEGE**
**of ECHO OF HIS CALL, Chennai**
(ATA - Registered Candidate for Membership)

**DEAN (Residential):**
Hindi Theologian with M.Div. / M.Th. Degree & experience. Boarding, Lodging and Salary will be paid.
Eligible candidates may send bio--data to:
E.mail: sam@echoofhiscall.org
WhatsApp: (+91) 98412 71858

RNI.No.63655/95, Postal Regn.No.TN/CH/(C)/193/24-26 WPP.No.TN/PMG(CCR)/WPP-217/24-26

## Echo of His Call

**యూట్యూబ్**

దయచేసి సబ్‌స్క్రైబ్ చేయుము

మీకు సమయము దొరికినప్పుడు మా ప్రతిధ్వనించుపిలుపు యూట్యూబ్ చానల్‌ను చూచి సబ్‌స్క్రైబ్ చేయుము.

కృతజ్ఞతలు

\- సంపాదకుడు.

## OUR BANK DETAILS:

***1. Bank : State Bank of India***

| | | |
|---|---|---|
| Branch | : | Triplicane, Chennai-5 |
| Name | : | S. Sam Selva Raj |
| A/C No. | : | 1023 2934 679 |
| IFSC | : | SBIN 00 00 249 |
| SWIFT CODE | : | SBI NIN BB 455 |

***2. Bank : ICICI Bank***

| | | |
|---|---|---|
| Branch | : | Anna Salai, Chennai-6 |
| Name | : | Echo of His Call |
| A/C No. | : | 6038 0502 2319 |
| IFSC | : | ICIC 000 6038 |

***3. Bank : State Bank of India***

(This Account is for Tax Exemption for Indians only )

| | | |
|---|---|---|
| Branch | : | Triplicane, Chennai-5 |
| Name | : | Echo of His Call Educational Trust |
| A/C No. | : | 1023 2923 805 |
| IFSC | : | SBIN 00 00 249 |

Google Pay: 98410 71858
PayPal : SAM SELVA RAJ

*****

E.mail : sam@echoofhiscall.org

## ప్రతిధ్వనించు పిలుపు

**16 భాషలలో మాసపత్రికలు, బైబిల్ కళాశాలలు, పోస్టల్‌కోర్సులు, సంఘుస్థాపన, గ్రామ ఆంగ్ల ఉన్నత పాఠశాల, సువార్త ముద్రణాయంత్రము, క్రూసేడులు, సదస్సులు, సామాజికసేవలు మొదలగునవి.**

**సంవత్సరపుకాలపు చందా : రూ॥ 100/-** **జీవితకాలపు చందా : రూ॥ 2000/-**

ప్రతిధ్వనించు పిలుపు పలురకముల కార్యక్రమాలు మీవంటి దేవుని బిడ్డలు ధారాళముగా పంపిన విరాళములు మరియు స్వేచ్ఛ అర్పణలతో కొనసాగించబడుచున్నది. ప్రతిధ్వనించు పిలుపునకు మరియు దాని కార్యక్రమములకు ప్రభువు మిమ్ము నడిపించిన విధముగా మీరు సహాయము చేయవచ్చు. సువార్త అందని ప్రదేశములకు సువార్త అందించుటకు మరియు సంఘములను స్థాపించుటకు మేము మీ సహాయమును కోరుచున్నాము.

ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక క్రమంతప్పకుండా పొందుకోవాలంటే మాకు వ్రాయండి మీరు మీ చిరునామా, ఈ-మెయిల్ మార్చినప్పుడెల్లా పాత మరియు క్రొత్త చిరునామాలు మాకు తెలియజేయండి.

16 భాషలలోని ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక మా వెబ్‌సైట్‌లలో కూడ అందుబాటులో ఉన్నది. మీరు అందులోనికి వెళ్ళి చదువగలరు మరియు డౌన్‌లోడ్ చేసుకొని చదివి ఆశీర్వాదము పొందగలరు.

మీ ఉత్తరములు, ప్రార్థనామనవులు మరియు మీ ఆర్థిక సహాయములు (మనియార్డర్స్, చెక్స్ లేక డిమాండ్ డ్రాఫ్ట్స్, నెఫ్ట్, పే పాల్ ( శ్యామ్ సెల్వ రాజ్, sam@echoofhiscall.org ) ఫోన్‌పే (98410 71858), గూగుల్‌పే (98410 71858), వెస్టరన్ యూనియన్, మనిగ్రామ్, మొదలగునవి) దయచేసి ప్రతిధ్వనించుపిలుపు అను క్రింది చిరునామాకు పంపించగలరు.

దయచేసి మీ ల్యాండ్‌ఫోన్ / సెల్‌ఫోన్ సంఖ్యలను మరియు ఈ-మెయిల్ చిరునామాలను నవీకరణ కొరకు పంపించుము.

Our address :

**ECHO OF HIS CALL**
10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA
PH: (+91-44) 2852 8282, 2852 9293, 2854 7766/ Cell: (+91) 98410 71852, 95661 31858 / E.mails: sam@echoofhiscall.org / biblecor@yahoo.co.in
Websites: www.echoofhiscall.org / www.stpaulsmatriculation.com

**YOU CAN SEND YOUR DONATION ONLINE ALSO**

Regd. with the RNI under No . 63655/95
Licenced to post without pre-payment
Postal Regn. No. TN/CH (C) /193/24-26
Licence No. WPP. No. TN/PMG (CCR)/WPP-217/24-26
Date of Publication: First week of every month
Date of Posting : 5th & 6th of every month Posted at "Egmore RMS / 1 Patrika Channel"
on 6th FEBRUARY, 2024
If un-delivered please return to:
**ECHO OF HIS CALL (TELUGU)**
P.O. Box No. 2957, Chepauk, Chennai - 600 005, INDIA.
Phone: (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766

*JESUS LOVES YOU!*

To

*GOD BLESS YOU!*

Owned and published by **S. Sam Selva Raj** from New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005 and printed by **S. Sam Selva Raj** at **Echo of His Call Printers,** New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005. Editor: **S. Sam Selva Raj.**